'స్టేట్ కాపిటలిజం' - సోషలిజం

"తాత్పర్యం"

సోషలిజానికి, పెట్టుబడిదారీవిధానముకు వున్న తేడా క్రమంగా అంతరించి పోతోందని, పెట్టుబడిదారి విధానంలోని అంతర్గత వైరుధ్యాలను ప్రభుత్వ యంత్రం (స్టేట్) నియంత్రించుతోందని, మిశ్రవాద సోషలిస్టులు, యుగోస్లావియా రివిజనిస్టులు ప్రచారం చేస్తున్నారు. పెట్టుబడిదారి దేశాల్లో ప్రభుత్వం నిర్వహించుతున్న పాత్ర ఏమిటో తెలిసికొంటే, ఈ ప్రచారములోని నిజానిజాలు బయటపడతాయి

ఒక వర్గాన్ని మరోవర్గం రాజకీయముగా అణగద్రొక్కటానికి, ఆర్థికంగా దోపిడి చేయటానికి ఉపయోగపడే ఒక ప్రత్యేక సాధనమే ప్రభుత్వం. ప్రభుత్వం వర్గాలకు అతీతంగా ఎప్పుడూవుండదు పెట్టుబడిదారి దేశాల్లో ప్రభుత్వం సంఘంలో పైవారిదేగానున్న ఆస్తిపరులకు అండగావుంటే, సోషలిస్టుదేశాల్లో ప్రభుత్వం సంఘంలో అత్యధిక సంఖ్యలోనున్న కార్మిక, కర్షకులకు అండగా నిలుస్తుంది. ఆర్థికవిధానం సోషలిస్టు దశనుంచి కమ్యూనిస్టు దశకు చేయబడ్డప్పుడే ప్రభుత్వం డోలిపోయే సమస్య ఉత్పన్నమయేది. అయితే సోషలిస్టు ప్రభుత్వానికి, పెట్టుబడిదారి ప్రభుత్వానికి, కొన్ని ప్రాథమికమైన తేడా అన్నాయని గుర్తించుకోవాలి సోషలిస్టు దేశంలో ఉత్పత్తి పరికరాలు, సంపద సంఘపరమై వుండు బదులే వ్యక్తిని వ్యక్తి దోచుకునే దోపిడీ విధాన ముండదు. సోరుకిపోరులకు స్థానముండదు. అందరు కష్టపడి పని చేయాలి. శక్తిసామర్థ్యాలను బట్టి వేతనాలుంటాయి వేతనాల్లో తేడా అన్నంత మాత్రాన వారు ఒకవర్గంగా రూపొందు తారనే భయం ఉండనవసరంలేదు. అవసరాలకు మించిన ధనమను పెట్టుబడిగా మార్చి, ఉత్పత్తి పరికరాలను స్వాధీనపరచుకోవటానికి వీలుండదు. ఉత్పత్తి పెరగటంలో ప్రజలజీవన ప్రమాణములు పెరుగుతాయి. వేతనాల్లో కనించే తేడా క్రమంగా తగ్గుతుంది నిరుద్యోగ సమస్యవుండదు ఆర్థిక మాంద్యమనే జబ్బు సోషలిస్టు ఆర్థిక విధానమున కప్పుడూ ఉండదు పెట్టుబడిదారీ దేశాల్లో [illegible] అభివృద్ధి ఉత్పత్తి రంగంలో సాధింపబడుతుంది

పెట్టుబడిదారీ ప్రభుత్వం ప్రజలకు ఉద్యోగవసతులు కల్పించే బాధ్యత తీసికొంది. పెట్టుబడిదారీ విధానం సక్రమంగా పనిచేయటానికి పెట్టుబడిదారులకు లాభాలు రావటానికి) నిరుద్యోగుల సైన్యం ఉండాలని పెట్టుబడిదారులు కోరుతారు. ఆర్థిక లాభాల తృష్ణతో పీడింపబడే పెట్టుబడిదారులు ప్రజల శ్రేయస్సు కోసం ఉత్పత్తి కొనసాగిస్తారని అనుకోటం భ్రమమాత్రమే!

సంపద కేంద్రీకరణ

పెట్టుబడిదారీ విధానం, చెడుగుణాలను వైరుధ్యాలను విస్తరించి, మార్క్సు పూహించిన దానికి భిన్నముగా రూపాంతరము చెందినదనే ప్రచారం వాస్తవ పరిస్థితులకు విరుద్ధమా? పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి అయినకొలది సంపద కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరింపబడుతుంది రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో బ్రిటనులో నున్న మొత్తం పెట్టుబడిలోసగం, జనసంఖ్యలో 1శాతంగా నున్న వ్యక్తుల చేతుల్లో వున్నది పెట్టుబడిలో 80% జనసంఖ్యలో 5 శాతంగా నున్న వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరింపబడింది రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆస్తి పంపకంలో పెద్ద తేడాలుకాలేదని (పెట్టుబడిలో సగం జనసంఖ్యలో 1% నున్న వ్యక్తుల చేతుల్లో నుందుట) - అక్సుఫర్డు యూనివర్సిటీ గణాంకసంస్థ తయారుచేసిన సంఖ్యా వివరాలనుబట్టి తెలుస్తోంది.

అమెరికాలో 1951 లో వ్యాపార సంస్థలకు వచ్చిన మొత్తం లాభాల్లో 46.5% 747బడాసంస్థలకు (మొత్తం సంస్థల్లో 0.12%) దక్కినవి ఈ సంస్థల లాభాలనిర్ణయించేనాటికి ఇతర సంస్థలలో వాటాదారులుగా వుంటాయి. అందుచే అవి ప్రకటించిన లాభాలకంటె ఎక్కువ వుంటాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఈ సంస్థల్లో లక్షలాది ప్రజలు వాటాదార్లుగా వుంటారు. కాబట్టి లాభాలు అందరికీ లభిస్తాయనే ప్రచారం లేకపోలేదు. ఈ వాటాలలో ఎక్కువ భాగం కొద్దిమందిగా వున్న వ్యక్తులచేతుల్లో వుంటాయి ఉత్పత్తి సంస్థల మొత్తం వాటాలలో 57 శాతం వాటాదారులలో 2.3 శాతంగానున్న వ్యక్తులచేతుల్లో వున్నాయి. ప్రత్యేకమైన పరిక్రమణాలు త్రిప్పి వాటాల్లో 46 శాతం వాటాదార్లవి, 1 శాతంగానున్న వాటాదార్ల చేతుల్లో నున్నాయి

అమెరికాలో సంవత్సరానికి 50,000 డాలర్లకు మించి ఆదాయం వచ్చే వ్యక్తులు 1,50,000మంది. జనసంఖ్యలో వీరు 1 శాతం ప్రతిపెయ్యిలో ఒకడన్నమాట! వీరికి దేశంలోని వ్యాపార, ఉత్పత్తి సంస్థలన్నింటి వాటాలలో 70 శాతం కల్గియున్నారు. అయితే అమెరికాలో చిన్న వాటాదార్లు దాదాపు 60 లక్షలుకంటె వున్నారు. వీరు మొత్తం వాటాదార్లలో 4/5 కంటె వీరిలో ఒక్కొకడికి పెద్దవాటాదారునికి వచ్చినఆదాయంలో(స్టాకుకొనుటవలన) 1/600 వంతు మాత్రం లభించుతుంది

వాటాలలో 80 శాతం కల్గివుంటే చాలు ఈ సంస్థలపై పెత్తనంజరిపించటానికి. అందుకనే చిన్నవాటాదార్లకు ఈ అమెరికా కుబేరుల డైరెక్టర్లుగా వుంటారు.

ఈ సంస్థలలో స్టాకుకొనటం జూదం ఆడటం లాంటిదే! స్టాకును కొనటానికి డబ్బును పెట్టుబడిని పెట్టిన వారిలో 10 మందిలో 9 మంది తమ డబ్బును పోగొట్టు కుంటున్నారని సెక్యూరిటీల వ్యాపారంలో నిపుణుడైన "రోబర్ బాబ్సన్" చెప్పాడు. స్టాకును కొంటానికి సామాన్య ప్రజలు డబ్బును ఎందుకు తగలేస్తున్నారని సందేహం కలగొచ్చు. దేశములో ద్రవ్యోల్బణ పరిస్థితులున్నప్పుడు కరెన్సీ విలువ క్రమంగా తగ్గుతుంది. తమ దగ్గరనున్న ధనం విలువ తగ్గకుండా వుండాలంటే స్టాకు కొనాలి. కరెన్సీ విలువ పడిపోయినా స్టాకు విలువ పడిపోదు. అయితే స్టాకు విలువ మార్చు గల్గిన శక్తి బడా పెట్టుబడిదారుల కుంటుంది.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికుల అసలు వేతనాలు పెరుగుతున్నాయి గాబట్టి, మార్క్సుచెప్పిన జోస్యానికి భిన్నంగా జరుగుతోందని ఒక వాదనవుంది. కార్మికుల వేతనాలు పెరగవని మార్క్సు చెప్పలేదు ప్రత్యేక పరిస్థితులలో, కార్మికసంఘాలు బలంగా వున్నప్పుడు, పెట్టుబడిదారులకు విపరీత లాభాలు వచ్చినప్పుడు, కార్మికుల వేతనాలు పెంచటం జరుగుతుంది. సాంకేతిక రంగములో వచ్చే మార్పులతో క్రమ ఉత్పాదక శక్తి పెరుగుతుంది దానితో కార్మికులు సృష్టించే అదనపు విలువ పరిమాణం హెచ్చుతుంది. కష్టపడడం కార్మికులకు హెచ్చుజీతాలకు ఎక్కువ భాగం పెట్టుబడిదారులే స్వాహా చేస్తారు

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరము బ్రిటనులో 1946-55 మధ్య పది సంవత్సరాలలో ఉత్పత్తి 40 శాతం ఎక్కువయింది. అయితే ప్రజల వినియోగ వస్తువుల వాడకం 5 శాతం మాత్రమే అభివృద్ధి చెందినది. మిగిలిన దంతా బ్రిటను కలిగి పరాధీన దేశాల్లో జరిగే ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలను అణచడానికి, పెట్టుబడులు పెంచుకోటానికి ఉపయోగించినవి వెనకబడిన కలనదేశాలనుంచి పెట్టుబడిదారులకు లాభాలు విపరీతంగా గుంజుతున్నారు. మాతృదేశంలో కార్మికులస్థితి బాగుపడటం కలనదేశాల్లో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోవటం ఒకసారే జరుగుతోంది. పెట్టుబడిదారి దేశాల్లో కార్మికుల సంఘాలు బలంగావుండుటు, ప్రక్కనే వున్న సోషలిస్టు దేశాల్లో కార్మికుల స్థితిగతులు, ఆర్థికాభివృద్ధి కార్మికుల అసలు వేతనాల పెరగటానికి తోడ్పడుతున్నాయి.

కార్మికుల వేతనాలు పెరుగుతున్నంత మాత్రాన, పెట్టుబడిదారుల లాభాలకు పరిమితులు ఏర్పడతాయని భావించకూడదు. బ్రిటనులో 1889 - 1938 మధ్య జాతీయ ఆదాయములో కార్మికుల భాగం, ఎదుగుబొదుగు లేకుండా వుందని, 'కలికి' తయారుచేసిన లెఖ్ఖలను బట్టి తెలుస్తోంది. కొన్ని సంవత్సరాల క్రితం జాన్ స్ట్రాచీ "న్యూస్టేట్స్ మన్" పత్రికలో ఈవిధంగా వ్రాసాడు. "గత 15 సంవత్సరాలలో జాతీయ ఆదాయంలో కార్మికుల భాగం స్వల్పంగా పెరిగినా, 1860 వాటి స్థాయికి చేరుకోలేదు"

అమెరికాలో

పెట్టుబడిదారీ విధానంలోనున్న చెడుగులు నివారింపబడ్డ, వ్యతిరేకశక్తులు ప్రబలంగా వున్నాయని చెప్పబడే అమెరికాలో కార్మికుల స్థితి మరీ అధ్వాన్నంగా వుంది. జాతీయ ఆదాయంలో కార్మికుల భాగం 1949 లో 1939 లో నున్నదానితో పోల్చుకుంటే అయిదోవంతు తగ్గింది. గత దశాబ్దంలో తక్కువ ఆదాయం వచ్చే 30 శాతం ప్రజల ఆదాయం తగ్గినదని బూర్జువా ఆర్థికవేత్తలే ఒప్పుకుంటున్నారు బడుగుదేశాలను, కలనలను ఆర్థికంగా దోపిడి చేసే సామ్రాజ్యవాద దేశాలలో పెట్టుబడిదారీ విధానం ప్రజల ఆదాయములలో మిగ్గిన వ్యత్యాసములను తగ్గించలేకపోయిందంటే మార్క్సు ప్రతిపాదించిన సూత్రాలకు భిన్నంగా పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి కావటం లేదని ఋజువవుతోంది. లాభాలకోసం అదనపు విలువను సృష్టించుట పెట్టుబడిదారీ విధానం ధ్యేయమని మార్క్సు చెప్పాడు.

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిలో ఒకదశలో చెడుకున్న తరువాత ఉత్పత్తి శక్తుల అభివృద్ధిని ఉత్పత్తి సంబంధాలు నిరోధిస్తాయని మార్క్సు చెప్పాడు, ప్రజలందరికి అవసరమైన వస్తువులు కొద్దిమంది వ్యక్తులు ఉత్పత్తి చేసే వస్తువులు లాభాలు లేనప్పుడు ఉత్పత్తి పెంచటం జరగదు. పెట్టుబడిదారీ విధానం గుత్తపెట్టుబడిదారీ దశకుచేరిన తరువాత కూడ అగోచరమైన మార్కెటు శక్తుల పిడికిలిలో ఆర్థిక విధానం ఉంటుందని పాశ్చాత్య దేశాల ఆర్థిక పరిస్థితులు తెలుపుతున్నాయి. అమెరికాలో 1948, 1953, 1957-58 లలో ఆర్థికమాంద్యం తలెత్తినది. 1957-58 ఆర్థికమాంద్యంలవల పారిశ్రామిక ఉత్పత్తి 11% పడిపోయింది. నిరుద్యోగుల సంఖ్య 50 లక్షలు దాటింది. పూర్తిగా పని దొరకనివాళ్ళు మరో 40 లక్షలు ఉంటారు. ఉత్పత్తి కోలుకుంటున్నా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించటంలేదని "ఎకానమిస్టు" పత్రిక వ్రాస్తోంది. శ్రమ ఉత్పాదక శక్తి పెరగటంతో తక్కువమంది కార్మికులతోనే ఉత్పత్తిని పెంచాలనుకున్నారన్నమాట. ఆర్థిక మాంద్యాన్ని అవసరంలేని కార్మికులను బయటపడవేసి పెట్టుబడిదారు పాలకూ ఉపయోగించుకుంటున్నారు పెట్టుబడిదారులు. 1929-30 లో వచ్చిన ఆర్థికమాంద్యానికి ఇప్పుడు వచ్చినదానికి ఒక ప్రధాన భేదం కన్పించుతోంది. 1930 లో వస్తువుల ధరలు విపరీతంగా పడిపోయి, పెట్టుబడిదారులకు నష్టాలువచ్చాయి. ఇప్పుడు వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. అంటే ఎక్కువ వస్తువులను ఎక్కువ డబ్బుకు పెట్టుబడిదారులు విక్రయించుకోవచ్చు ఉత్పత్తి పడిపోయినా లాభాలు మాత్రం తగ్గవు ప్రభుత్వంవై గుత్తపెట్టుబడిదారుల పలుకుబడిని తమ వైపరీత్యం చేలుపుతోంది.

"గత మూడు సంవత్సరాల నుంచి బ్రిటన్‌లో జాతీయఆదాయం పెరగటం లేదు. పెట్టుబడిదారులు లాభాలకోసం ఉత్పత్తి శక్తుల అభివృద్ధిని ఆటంక పర్చుతున్నారు దానికలవలబ్రిటనుకుసంవత్సరానికి 150మిల్లియన్‌పౌండ్లనష్టం వస్తుంది" (బ్రిటను ఆర్థిక విధానంపై "టైమస్" పెల్లడించిన అభిప్రాయము.) అమెరికా ఆర్థికమాంద్యంకలవల కలిగే నష్టాన్ని గురించి సరియైన అంచనాలు లేవుగాని, బ్రిటను నష్టానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ వుండవచ్చని చెప్పవచ్చు. 1958 లో ఉక్కు ఇంజనీరింగు పరిశ్రమలలో ఉత్పత్తి 30శాతం పడిపోయిందని గుర్తించుకోవాలి. పెట్టుబడిదారీ విధానం మారిపోతోందని, మార్క్సు జోస్యం తప్పుయని చెప్పేవారు ఈ వివరాలను నిష్పక్షపాతంగా, ఎటువంటి దురభిప్రాయములకు లోనవకుండా పరిశీలించాలి.

19 వ శతాబ్ది పెట్టుబడిదారీ విధానములో స్వేచ్ఛావ్యాపారం, పోటీ ప్రధాన లక్షణములుగా వుండేవి. ప్రభుత్వం ఆర్థికరంగంలో జోక్యంకలగచేసికొనేదికాదు. మొదట జర్మనీలో గుత్తపెట్టుబడిదారీసంస్థలు (కార్టెల్స్-ట్రస్టులు) బయలుదేరాయి. తరువాత మిగిలిన యూరోపుదేశాల్యాలలో, అమెరికాలో, గుత్తపెట్టుబడిదారీ సంస్థలు ఏర్పడ్డాయి. బ్యాంకులకు, పెద్ద పరిశ్రమలకు దగ్గరసంబంధాలు నెలకొన్నాయి. వస్తువులేగాకుండా పెట్టుబడులకు కలనలకు, వెనకబడిన దేశాలకు ఎగుమతులు జేయటం మొదలెట్టారు. 20 వ శతాబ్దం ప్రారంభం నాటికి అమెరికా, జర్మనీ తమ ఆధిపత్యములో కలనల స్థాపన పూర్తి అయింది. గుత్తపెట్టుబడిదారుల ఆర్థిక ప్రయోజనములను వృద్ధిలో పెట్టుకుని ప్రభుత్వం కలనలస్థాపనలో పూనుకొంది. మొదటి ప్రపంచ యుద్ధం కూటానికి ప్రధానకారణం మార్కెట్టులను (కలనలను, కలనలుజడిగల్గిన ప్రాంతములను) తిరిగి పంచుకోటం కోసమే! ఆక్రమించుకోటానికి క్రొత్త కలనలను లేనప్పుడు అత్యవసరంగా పారిశ్రామిక దేశములుగా మారిన జర్మనీ, జపానులకు కలనలు తిరిగి పంచడం చేసుకోటానికి యుద్ధం విరామ లేకుండా జరిగింది. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాలు ప్రధాన ఆశయాలుగా నున్న 19 వ శతాబ్దపు ప్రభుత్వం 20 వ శతాబ్దములో సామ్రాజ్యవాద ప్రభుత్వముగా రూపొందినది. పెట్టుబడిదారీ విధానంలో వచ్చిన మార్పులను ప్రభుత్వం ప్రతిఫలింపజేస్తోందన్నమాట! "సామ్రాజ్యవాదదశలో బ్రిటిషుప్రభుత్వం గుత్తపెట్టుబడిదారులకు సాధనంగా మారింది. వారు దానిని కార్మికులనేగాక, చిన్నపెట్టుబడిదారులను అణచటానికి ఉపయోగించుకుంటున్నారు." (జేమ్సుహారీ-కాథరన్ పుడ్) బ్రిటనులో లేబరుపార్టీ కన్సర్వేటివ్ పార్టీలు ఎవరాని తరువాని ఎంటో అర్థకావంలేదు. ఎన్నికలద్వారా గెలచి వస్తున్న పెట్టుబడిదారీ వర్గాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఏపార్టీ వ్యవహరించటంలేదు. పెట్టుబడిదారీ ప్రయోజనాలు కాపాడటానికి బ్రిటిష్ ప్రజాస్వామిక వ్యవస్థలో కొన్ని ఏర్పాట్లున్నాయి. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థికి పెద్ద మొత్తం డిపాజిట్ చేయాలి. ప్రచారానికి విపరీతంగా డబ్బు తగలేయాలి. సాధనసంపత్తి స్థిరపడిన రాజకీయ పార్టీలకు మాత్రమే వుంటుంది.

పార్లమెంటు వ్యవహారాలన్నీ మెజారిటీ పార్టీలోనుంచి వచ్చిన మంత్రివర్గం, నిర్వహించుతుంది అది చేయబోయే పనులన్నిటిని ముందుగానే పార్లమెంటులో చర్చకు పెట్టవలసరమము లేదు. అమెరికా విదేశములు (అటాంటిక్ జలాలు బాంబులు తీసికొని కక్షిలిగల్గిన) బ్రిటనుపై స్వేచ్ఛగా విహరించటానికి, సైనిక స్థావరములను స్థాపించటానికి బ్రిటిష్ మంత్రివర్గం ముందుగానే ఒప్పందాలు కుదుర్చుకుని, తరువాత పార్లమెంటు అనుమతిని కోరింది.

బ్రిటనులో విదేశ వ్యవహారముల సంస్థ ఒకటుంది. పార్టీ వాదోపవాదాలకు అతీతంగా అది పనిచేయాలనిపెట్టుబడిదారులు సంకల్పం. అందుచే ఆసంస్థ సెక్రటరీ ఎప్పుడూ మారదు అంటే పార్టీ మారినంతనే ఆ సెక్రటరీమారడు ఛాంబర్లిన్ కాలంలో చెకోస్లోవేకియాలో బ్రిటనుప్రధాన సెక్రటరీగా వుండిన 'ఐవాన్ కిర్క్' ("న్యూయార్క్", ఒడం బడిన కుర్చీ) పోటానికి తోడ్పడినవ్యక్తిను లేబరుపార్టీ యుద్ధానంతరము అధికారములోకి వచ్చిన తరువాత కట్టిమ జర్మనీ హైకమిషనర్‌గా నియమించినది. తరువాత కన్సర్వేటివ్‌లు అధికారంలోకివచ్చి అతనిని విదేశ వ్యవహారముల మంత్రిత్వశాఖలో సెక్రటరీగా నియమించారు. బ్రిటిష్ రాజకీయపార్టీలు గుప్తపెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడేవారంటే అంతే ప్రేమ ఒలకపోస్తారు.

బ్రిటనులోని ఎగువసభ ప్రభువుల సభ. దీనిలో మొత్తం సభ్యుల సంఖ్య 868 అందులో లేబరుపార్టీ ప్రతినిధులు 56 గురు మాత్రమే! 1911, 1949 లో చేయబడిన పార్లమెంటు శాసనములవల ప్రభువుల అధికారము తగ్గినా, అభ్యుదయకరబిల్లులతోందరగా శాసనములుగా మారకుండా అడ్డుపడతారు. పత్రికలలో ఎక్కువభాగం పెట్టుబడిదారుల చేతుల్లో ఉంటాయి కాబట్టి ఆ బిల్లులు శాసనములుగామారకుండా, ప్రజాభిప్రాయం తమవైపు మరల్చుకోటానికి ప్రయత్నిస్తారు.

అమెరికాలో రాజకీయ పార్టీలు - డెమొక్రాటిక్, రిపబ్లికన్ - పెట్టుబడిదారుల అడుగులకు మడుగులత్తేవే! ఆ రెండు పార్టీలలో ఏది అభివృద్ధికరమైనదో, ఏది అభివృద్ధి నిరోధకమైనదో చెప్పటం కష్టం. ఎందుచేతనే ఆ రెండు పార్టీలు, కమ్యూనిస్టు వ్యతిరేకతలోను, కార్మికులకు వ్యతిరేకముగా శాసనములు చేయటంలోను, పోటీపడుతూ వుంటాయి డెమొక్రాటిక్ పార్టీ అభ్యుదయ భావాలు కల్గినదని అనుకుంటాం, రూజ్‌వెల్టు ఆ పార్టీకి చెందినవాడు కాబట్టి కాని కార్మికుల శాసనములు స్వేచ్ఛగా హరించే "టాఫ్ట్ - హర్టలే శాసనం, డెమొక్రాటిక్ పార్టీకి చెందిన 'ట్రూమన్' అధ్యక్షుడుగా నున్నప్పుడు అటంబాంబులు పేలించి, కొరియాపైకి పంపనని హామీ ఇచ్చి ట్రూమన్ కొరియా యుద్ధానికి ప్రధాన కారణం అయింది. ప్రపంచ యుద్ధం ప్రారంభించటానికి, ఉద్రిక్తతకు తీసికొనిపోటానికి, చర్చిల్‌తో కలిసి ట్రూమన్ చాల ప్రధానమైన పాత్ర వహించాడని గుర్తుంచుకోవాలి.

పాశ్చాత్య పెట్టుబడిదారి దేశాల్లో స్టేటు కేపిటలిజం

బ్రిటను అమెరికా జాతీయాదాయంలో 1/5 వంతు, అమెరికా జాతీయాదాయంలో 1/4 వంతు ప్రభుత్వాలు ఖర్చు పెడుతున్నాయి. కేవలం శాంతి భద్రతలు కాపాడటమేగాకుండా ఆర్థికరంగంలో ప్రవేశించాయి ప్రభుత్వాలు ప్రభుత్వాల ఖర్చులు పెరగటానికి 'కీన్స్' ప్రతిపాదించిన ఆర్థిక సిద్ధాంతము కొంతవరకు కారణం. "పెట్టుబడిదారీ విధానంలో ఆర్థిక మాంద్యాలు కరచుగా వస్తూంటాయి ఆర్థిక మాంద్యం రావటానికి ప్రధాన కారణం ప్రజల కొనుగోలుశక్తి పడిపోవటం ప్రజల కొనుగోలుశక్తి పడిపోయిందంటే వాళ్ళు వినియోగ వస్తువులకై ఖర్చుపెట్టే డబ్బు తగ్గుతుంది. వస్తువుల గిరాకీ తగ్గటంలో పెట్టుబడిదారులు ఉత్పత్తి తగ్గిస్తారు వినియోగ వస్తువులుపరిమాణంతగ్గడంలో యంత్రపరికరాల గిరాకీ తగ్గుతుంది. ఈ విధంగా ఆర్థిక పరిస్థితి క్రమంగా దిగజారుతుంది. ఒక దేశము నుంచి ఆర్థిక దుస్థితి మరోదేశమునకు (విదేశ వ్యాపార సంబంధములవల) ప్రాకుతుంది. దీని వ్యాప్తిని అరికట్టటానికి, పెంపొందకుండా చూడటానికి ఒక మార్గంవుంది. అదే ప్రభుత్వం విపరీతంగా ఖర్చులుపెంచి ప్రజల కొనుగోలుశక్తిని పెంచాలి దానితో ప్రజలు వస్తువులపై ఎక్కువ ఖర్చు పెడతారు. వాటిని సప్లయి చేయటానికి పెట్టుబడిదారులు ఉత్సాహంగా తమ ధనానికి మంచి డిమాండు కలుగుతుందికాబట్టి ముందుకు వస్తారు". పెట్టుబడిదారులదగ్గర మూలిగే డబ్బును లాగటానికి ప్రభుత్వం కాలంతీరుచలన్నమాట పెట్టుబడిదారీ విధానమనే రోగికి ఎప్పుడూ మందులిచ్చి ప్రభుత్వం రక్షిస్తూవుండాలి.

పెట్టుబడిదారీ ప్రయోజనాలకు ప్రభుత్వం ఏ పరిక్రమణైనా ఎందుకు గుర్తుకు తీసికొంటుందంటే దివాళా ఎత్తిపోయే పరిశ్రమల అధిపతులైన తమ చేతుల ఆదాయం తగ్గకుండా చూడటానికే!" (లెనిన్) బ్రిటిష్ ప్రభుత్వ రంగంలో నున్న పరిశ్రమలు బొగ్గు, విద్యుచ్ఛక్తి, రోడ్డులు, రైళ్ళలు ఉక్కులో కొంతభాగం, పారిశ్రామిక, ఆరోగ్యం. లాభసాటి పరిశ్రమలన్నీ ప్రైవేటువ్యక్తుల చేతుల్లోనే (100 కి 80 వంతులు) వున్నాయి. నిర్వహించటానికి వీలులేని దివాళా ఎత్తిపోయే పరిశ్రమలను ప్రభుత్వం జాతీయం చేయటానికి పెట్టుబడిదారులు సుముఖంగావుంటారు నష్టపరిహారరూపంలో వారు పెట్టిన పెట్టుబడి ప్రభుత్వందగ్గర నుంచి రాబట్టుకుంటారు. జాతీయం చేయబడిన పరిశ్రమల డైరెక్టర్లుగా తిరిగి వెనుకటి యజమానులే ప్రత్యక్షమవుతారు. ప్రభుత్వం నిర్వహించే పరిశ్రమలను లాభదాయకం చేయటానికి శతధా ప్రయత్నిస్తారు ప్రభుత్వరంగం విస్తృతమైనంత మాత్రాన సోషలిజంవేపు దేశం పురోగమిస్తుంది అని అనుకోటం భ్రమ మాత్రమే!

బ్రిటిష్ ప్రభుత్వం గుప్త పెట్టుబడిదారులకు చేసిపెట్టే పనులు. (1) పెట్టుబడిదారులకు, గ్రామికులకు మధ్య కలతలు సంబంధాలు నెలకొల్పుట పరిశ్రమలకు కావలసిన కార్మికులు లభ్యమయేటట్లు వీలయినంతవరకు సమ్మెలు లేకుండా చూడటం. (2) పెట్టుబడిదారులు విదేశీ మార్కెట్టులు సంపాదించటంలో సహాయపడుట. ఉన్న మార్కెటులు పోకుండా చూచుట (మధ్యఆసియాలో బ్రిటను, అమెరికాలు, నూనె గుప్త పెట్టుబడిదారుల లాభాలు కాపాడడానికి జోక్యం కల్గజేసికోవటం అందరకు తెలిసిన విషయమే. 1958 లో బ్రిటిష్ గయానా ఎన్నికలు జరిగినప్పుడు "ప్యూపిల్స్ ప్రోగ్రెసివ్ పార్టీకి మెజారిటీ రాటంతో" ప్రభుత్వాన్ని వీర్పరచింది. పందదార గుప్తి పెట్టుబడిదారులు (బ్రిటిష్ పెట్టుబడిదారులు) లాభాలకు కలిమితులు విధింపకటానికి ప్రయత్నం చేయగానే, ప్రజలు "కమ్యూనిస్టులు కుట్ర చేస్తున్నా"రంటే సెపంతో, గయానా రాజ్యాంగాన్నే రద్దుచేసింది. కమ్యూనిస్టులు కుట్ర ఏదీ జరగలేదని, గయానా ప్రభుత్వం తలచుకూగా వ్యతిరరించటమే దాని పతనానికి కారణమని తరువాత 'టైమ్' పత్రిక వ్రాసింది మలయా, సింగపూర్, న్యాసాలాండ్‌లలో బ్రిటను జరుపుకున్నదారుణహత్యాకాండ, గుప్తపెట్టుబడిదారుల లాభాలకోసమే. 1957 లో బ్రిటను చేసుకొన్న దేశరుతులలో 7 వంతుమేరకు ఎగుమతులుద్వారా చెల్లించాల్సిన అవసరం లేకపోయింది. కలనల దోపిడీవలన, నౌకా వ్యాపారం వలన బ్రిటను అంత ఎక్కువ ధనాన్ని గడిస్తోందన్నమాట! కలనలు చౌకగా ముడిపదార్థములు బ్రిటనుకు ఎగుమతి చేసుటమేగాక, బ్రిటను కున్న చాలుకోరతను తీర్చటం, కరెన్సీ బలం తగ్గకుండా చెల్లింపులు నిల్వలు పెంచటం జరుగుతోంది బ్రిటిష్ ఇంపీరియలిజం మరణావస్థలో నున్నదని, మూతనాపతారం దాల్చిందని చెప్పేవారు ఈ విషయాన్ని గుర్తించుకోవాలి.

(అమెరికా, దక్షిణ అమెరికా దేశాల్లో ఆర్థికాభివృద్ధి నిరోధక నియంత్రణలను అధికారంలో నుంచటానికి వారి పదవులకు ప్రమాదం ఏర్పడినప్పుడు ఆర్థికంగా, సైనికంగా తోడ్పడడం [గోటిమాలాలో జరిగిన తిరుగుబాటును అమెరికా సైనికులు నిర్దాక్షిణ్యంగా అణచివేసారు] ఫ్రాన్సు, ఆల్జీరియా తిరుగుబాటును అణచటానికి సైన్యాన్ని ఉపయోగించటం పెట్టుబడిదారుల లాభాల రక్షణకోసమే!)

(8) విడిగా స్వతంత్రంగా నున్న పరిశ్రమల వ్యవహారములు తీర్చిదిద్దుట—లాభసాటిగాని పరిశ్రమలను ప్రభుత్వమే నిర్వహించుట

(1) హానియంత్రములకు బదులు క్రొత్త యంత్రములు, శ్రమ ఉత్పాదక శక్తి పెంచటంకోసం ప్రత్యేకపెట్టుబడులు పెట్టినప్పుడు పారిశ్రామిక వేత్తలకు నష్టం లేకుండా చూచుట అనవసరంగా వున్న కార్మికులను మరో పరిశ్రమలోకి పంపించుట

మిలిటరీకై అమెరికా ప్రభుత్వం విపరీతముగా ఖర్చుపెడుతోంది అమెరికా దేశాన్ని విదేశీ సహాయంలో ఎక్కువ భాగం మిలిటరీ బాంబులలో (నాటో, సీటో మొ) వ్యర్థమవుతున్న దేశములకే అందుతోంది అమెరికా సహాయం పొందుతున్న దేశాలు తమ బడ్జెటులలో ఎక్కువ భాగంమిలిటరికి ఖర్చుపెట్టేటట్లుచేస్తుంది కనుక కన్పిస్తోంది. దేశములోని బడుగుగుప్తపెట్టుబడిదారి సంస్థలకు యుద్ధోత్పత్తి కాంట్రాక్టులు లభిస్తున్నాయి' 1948 నుంచి అమెరికా విదేశీ సహాయంకోసం ఖర్చుపెట్టిన 3040 కోట్ల డాలర్లలో 77 శాతం అమెరికాలోనే ఖర్చుపెట్టటం జరిగింది 'వాల్ స్ట్రీట్'లోని అంతర్జాతీయ గుప్త పెట్టుబడిదారులకు లాభాలకు కొరత ఏర్పడకుండా సహకరించడంతోంది పైగా ఆ సంస్థలకు జాతీయ రక్షణ కార్యక్రమములో పాల్గొనటవలన ఎన్నో మిలియనీయర్లు నూతన కోటీశ్వరులు ప్రభుత్వం కలగకజేస్తోంది. బడ్జెటులో 60 శాతం మిలిటరీకి కేటాయించినది.

(మిగతా 6 వ పేజీలో)

నీతిలాంధ

కథానిక:

"అనుకోడమూ - - అవడమూ"

'వీరాజి'

సాయంకాలం వేళయింది. పట్టణంలో సాయంకాలం యింకో మూడిరిగా అవుతుంది ఆలకుందలు యిల్లకు చేరే వేళ సాయంత్రంకాదు. అక్కడ సాయం సమయం గడియారం చూపి తెలుసుకుంటారు నాగరికులు. గడియారం కూడా చూడడానికి అవకాశం చిక్కని పట్నంవాసులు కొందరు మ్యాటినీ విడిచిపెట్టేరు గనుక యింత వేళ అయిందనో, మొదటి ఆటకి జనం పరిగెడుతున్నారు గనుక యింతవేళ అయిందనో సాయంత్రాన్ని కొలుచుకుంటారు.

విశాఖపట్నంలో సాయంకాలం పదున్నర గంటలవేళ అయ్యింది. కదిలిపోయే రైలుకోసరం పరిగెడుతున్నట్లు ఆడావుడిగా వున్నారు మనుషులు సందడి క్లియిరుకుళ్ళతో వుంది.

తప్పుకొని యువక బృందాలను కప్పించుకుంటూ, తప్పి పోకుండా యువతీబృందాలను గమనిస్తూ, ఆస్పత్రి పక్కనించి దిబ్బమీదుగా క్రిందికి కంకరరావు కారు దీటిరోడ్డు మీదికి జారిపోయింది అతగాడు నిత్యమూ యీ రోడ్డుమీద కొంత అలజడి పడతాడు. సముద్రమూ, అలల హోరూ, రంగురంగుల ఆకాశమూ, పన్నెవన్నెల ఆడపిల్లలూ వీటిమధ్య కొంచెం ఎప్పుడూ ఉక్కపోస్తుందతనికి. కాలు ఎక్కువ రేటరూ, ప్రజేక్టర్యు తటపటాయిస్తుంది. ప్రశాంతంగా జయపురం రోడ్డు ఆ కొసకి పోదామనుకుంటుంది అలిసిపోయిన మనసు వడ్డు పడ్డు. అప్పుడేనా యింత వెనకటు, అలపు. తొలివలపు తిరిగేవు తొలి అధ్యాయానికి స్వస్తి జెప్పు ఇందుకా - పెళ్ళి చేసుకో - ఓ అందుకుయిన అమ్మాయిని చూసుకో - అని ఉద్వేగపడుతుంది వయసు. కళ్ళకి పెరవేసుకుని ప

మేజిస్ట్రేట్ యుక్తి

—లోలుగు లోవాడేవి

పూర్వం ఒకానొక కొండకు గోగన్నంటే మా పల్లెకంతా భయమే. ఎందుచేతనంటే వాడు దూరని దొడ్డిగాని, ఎక్కనటువంటి బండిగాని, వాడు చెప్పిన విని ఎద్దుగాని మా గ్రామంలో లేవు. వాడు సూత్రంగా తన నైపుణ్యం చూపుతూ అంటకంటే ఎక్కువ చురుకు తనంతో తనదిగాని ఎద్దు వస్తువునూ, ఇట్టే అమ్మివేయగలడు లేకపోతే దొంగిలించగలడు ఎద్దులైనా, గేదెలయినా, మేకలయినా ఏమీ చప్పుడు గాకుండా దొంగిలించి అమ్మికనే నైపుణ్యం వాడికి లభించింది. ఇది గోగన్నకు వెన్నతో పెట్టిన విద్య. అందుకే వాగమ్మ కొడుకు గోగన్న అంటే మూరూరు అంతా అంతభయపడుతున్నారు. ఏ ఎద్దుగాని, బర్రెగాని లాంగర మూరూరిలో కాని తిరిగిందా దాని యజమానికు త్రాడుకట్టి మూడు చెక్కలనీళ్ళు త్రాగించి మరి విడిచిపెట్టేవాడు విడిచి చూచేటప్పటికి అక్కడుండా కిక్కిరుసుకుండా గుడ్లప్పగించి చూస్తూ వుంటాయి.

ఒకవాడు మా యింటి పక్క మరిడియ్యగారి గిత్తదూడ ఎవరికి లొంగకుండా వుండ అది మరీ పేచీపెట్టి పాలేర్లనందరిని బెదిరిస్తోంది. ఈ విషయం ఊరంతా దాకింది గోగన్నకుపాలంనుంచి వచ్చి వెంటనే ఇదితెలిసింది. మరిడియ్య గారి దూడ ఎవరికి లొంగకుండా గోగన్నను దక్కిని ఇష్టదేవుళ్ళపేర కొండా చేతిని పుచ్చుకొని, పులుల్ని ఆడించే సర్కస్ కంపెనివాడిలా తీసికొని వస్తున్నాడు గోగన్నను చూడగానే జనంఅంతా ప్రక్కకు తప్పుకొని గిత్తదూడను చూచాలని ఆసక్తి. అది కట్టుతాటుకు కట్టి వుంది. మరిచిబలంగా యున్నదేమో దాని బిడ్డకు. ఎవ్వరూ దెగ్గరకు భయపడుతున్నారు గిత్తదూడ గోగన్నను చూచి గుర్తుపట్టి మరి కిచ్చిపోయింది ఎర్రుపడేతనంటే వీడు యింతకుముందు తెలుగుమూడు పర్యాయములు దాన్ని, ఇలాగే తీసుకెడితే దొంగలో కిత్రోబాడివేడు ఆదెబ్బలు దానికి ఇంకా జ్ఞాపకంగా యున్నాయి గోగన్న జాగ్రత్తగా కట్టుతాటకు స్థిగిత్తదూడను విప్పి, ఒక చేతితో గిత్తతాడు పట్టుకొని, రెండవ చేతితో కొరడా ఆడిస్తూ దాన్ని లోనుండి బయటకు తీసుకొచ్చాడు అది బయటకు రావడమే తడవుగా ఒక్కసారుపు అరచి పరిగెత్తడం మొదలెట్టింది. దాని కూడా గోగన్న తాడు విడువకుండా దాని కన్నా వేగంగా పరుగెత్తుతున్నాడు. ఇదిచూసి జనం అంతా వీడు దీని పొగరుతీసి మరి యింటి కొస్తాడని అనుకొని ఎవరి యిళ్లకు వారు వెళ్ళిపోయారు. మరిడియ్య కూడా అలా దూడ వెళ్ళిన దిక్కుగా చూస్తూ నిలబడిపోయాడు.

గోగన్న దానితో పరిగెత్తుతూ అలా కాలుకట్టుకెసి త్రిప్పి దానిని ఇంకా జోరుగా పరిగెత్తించడం మొదలు పెట్టాడు ఆకాలుకు గట్టంతా చిన్న చిన్న గులకరాళ్ళతో నిండియుంది కొద్దిగా మనుష్యుడు నడిచేదారి మాత్రం బాగుంది అందుకే లేదు ఏస్థలూ పట్టించేదు అది పరిగా కొంతదూరం పరుగుతీసి నీడకి దెక్కలు కొప్పెట్టి ఇక పరుగు తగ్గించింది అయినా గోగన్న వూరుకొంటేనా! కొరడాతో రెండు మూడు దెబ్బలు పడ్చుకొన్నాడు అప్పటికి అది పరి అయిదోకొచ్చింది ఇక మన ఆటలు సాగవన్నట్లు ఆ గిత్తదూడ తూనాడిని గుర్తించి వాడు చెప్పినట్టు నడుచుకొనింది గోగన్న దాని పరిస్థితి కని ఇట్టి యింటిముఖం పట్టించేడు

ఇంతలో ఆరోవగుండా పోతున్న ఇద్దరు దూడల పేరగాళ్ళు కనిపించేయి. దూడను చూడగానే ఎంత కయినా సరే దానిని కొనివేయవలెనని వాళ్ళు ఒక నిశ్చయానికి వచ్చారు. గోగన్నతో వారు మెల్లగా కబుర్లు చెబుతూ గిత్తనేలానికి పెట్టారు తనది వాడిది, కానిది అమ్మివేయడంలో గోగన్నకు వెన్నతో పెట్టిన విద్యేగా! అందుకని వంటనే దానిని చేరానికెట్టి ఏమీరూపాయిలకు లేదం కుదుర్చుకొని డబ్బు తీసుకొని, దూడను వాళ్ళకు అప్పచెప్పేశాడు. అగిత్తను తోలుకొని వారు వస్తూ గోగన్న ఉన్న వూరి వైపుగా చూస్తూ నిలబడిపోయారు.

గోగన్న దానితో పరిగెత్తుతూ అలా కాలుకట్టుకెసి త్రిప్పి దానిని ఇంకా జోరుగా పరిగెత్తించడం మొదలు పెట్టడు ఆకాలుకు గట్టంతా చిన్న చిన్న గులకరాళ్ళతో నిండియుంది కొద్దిగా మనుష్యుడు నడిచేదారి మాత్రం బాగుంది అందుకే లేదు ఏస్థలూ పట్టించేదు అది పరిగా కొంతదూరం పరుగుతీసి నీడకి దెక్కలు కొప్పెట్టి ఇక పరుగు తగ్గించింది అయినా గోగన్న వూరుకొంటేనా! కొరడాతో రెండు మూడు దెబ్బలు పడ్చుకొన్నాడు అప్పటికి అది పరి అయిదోకొచ్చింది ఇక మన ఆటలు సాగవన్నట్లు ఆ గిత్తదూడ తూనాడిని గుర్తించి వాడు చెప్పినట్టు నడుచుకొనింది గోగన్న దాని పరిస్థితి కని ఇట్టి యింటిముఖం పట్టించేడు

ఇంతలో ఆరోవగుండా పోతున్న ఇద్దరు దూడల పేరగాళ్ళు కనిపించేయి. దూడను చూడగానే ఎంత కయినా సరే దానిని కొనివేయవలెనని వాళ్ళు ఒక నిశ్చయానికి వచ్చారు. గోగన్నతో వారు మెల్లగా కబుర్లు చెబుతూ గిత్తనేలానికి పెట్టారు తనది వాడిది, కానిది అమ్మివేయడంలో గోగన్నకు వెన్నతో పెట్టిన విద్యేగా! అందుకని వంటనే దానిని చేరానికెట్టి ఏమీరూపాయిలకు లేదం కుదుర్చుకొని డబ్బు తీసుకొని, దూడను వాళ్ళకు అప్పచెప్పేశాడు. అగిత్తను తోలుకొని వారు వస్తూ గోగన్న ఉన్న వూరి వైపుగా చూస్తూ నిలబడిపోయారు.

గోగన్న యింటికి వచ్చాడన్న వార్త తెలియగానే జనంఅంతా పెద్ద పీటలు చూడ్డాన్ని కొచ్చినట్లు వచ్చారు మరిడియ్యకూడావచ్చాడు. అవచ్చినవాళ్ళకి అక్కడదూడకనబడక ఒకళ్ళమొఖాలు ఒకళ్ళు చూచుకోవడం మొదలు పెట్టారు. మరిడియ్య ఇక ఆగలేక "గోగన్నా నాగిత్తదూడ ఏది?" అని అడిగాడు అంతే. మనవాడికి ఆలోచనకేమి తక్కువ! ఏమి అణుకు చెణుకూ లేకుండా చెప్పేశాడు. "గిత్తదూడ నన్న పొంచి కాలుకట్టుపైపు పారిపోయింది. నేను ఎంత దూరం పరుగెత్తినా అది మాకు దొరకలేదు" అని చక్కగా ఒక కథలా చెప్పాడు మరిడియ్యగారు పాపం అనుకొంటూ తన పాలేర్లను పిలిచి గిత్త దూడను వెదకడానికి పంపించాడు ఇంతలో ఒక పాలేరు రివ్వున బాణంలాలచ్చి గిత్తదూడ ఇంటదని అమ్మకానికి పిల్లవాడు యుందని చెప్పేడు. అంతే అక్కడ చేరిన జనం అంతా ఒక్క దౌడులో సంతలోకి వచ్చిపడ్డారు సంతలో దూడ చక్కగా దొక్కలు ఎగరువేసుకొంటూ గడ్డి పరకలు తింటోంది. ఆ ప్రక్కనే ఆ దూడల పేరగాళ్ళు కూర్చుని ఏదో మాట్లాడుకొంటున్నారు మరిడియ్యవాళ్ళనుమీపించి, "ఈ గిత్తదూడ మీకు ఎక్కడనుండి వచ్చింది" అని అడిగేడు వాళ్ళు జరిగిన సంగతుల్నీ పూసగ్రుచ్చినట్లు చెప్పేరు. అయినా గోగన్న అంత తేలికగా నేరం ఒప్పుకొనే ఘటం కాదు వెంటనే దెబ్బలాటకు సిద్ధమయ్యాడు. ఇక వీడితో గొడవ ఎందుకని మరిడియ్య పోయి పోలీసులకు తన దూడ గోగన్న దొంగిలించి దూడల పేరగాళ్ళకు అమ్మివేసినట్లు వెంటనే రిపోర్టు యిచ్చేశాడు అంతకన్నా మరిడియ్య చేసేది ఏమీలేదు. ఊళ్ళో ఎవరన్నా న్యాయం చెప్పబోగోగన్న విసేరకం మాత్రం కాదు

ఒక వారం రోజుల్లో యీ గొడవ కోర్టుకువచ్చింది గోగన్న, మరిడియ్య, దూడల పేరగాళ్ళు, గిత్త దూడ కూడా కోర్టుకు హాజరయ్యాయి. మేజిస్ట్రేట్ గారు ఎదురుగుండా ఒక ఎత్తయిన టేబులు వద్ద కూర్చుని ఏదో కాగితములు తిరగవేస్తూ కూర్చున్నారు. అంతలో మన గోగన్న మనుబోనులో నిలబెట్టేరు గోగన్న తను ఆదూడను తీసుకొని కాలు వగట్టుకు వెళ్ళినట్లు, అది తన చేతినుండి తప్పించుకు పారిపోయినట్లు, దానిని వాడు పట్టుకొని సంతలోకి అమ్మకమునకు తీసుకొచ్చినట్లును, తనకు మిగతా విషయాలు గాని, డబ్బు విషయంగాని తెలియనట్లు ఏఒక్కరూ అనుమానించడానికి వీలులేకుండా అంతవక్కగా చెప్పి బోను దిగిపోయాడు దూడలపేరగాళ్లు, గోగన్నే తమకు ఏఖబరూపాయలకు అమ్మినట్లు మేజిస్ట్రేట్ గారితో మొరపెట్టుకున్నారు మేజిస్ట్రేట్ గారికి ఈ విషయం ఎంత ఆలోచించినా అంతుదొరకడంలేదు గోగన్న దొంగఅయినా సరిఅయిన సాక్ష్యం లేదు వీళ్లుమాత్రం వర్తకులు, వీళ్ళ మాటలు నమ్మేదెలా? తెల్లవారితే తమకు వ్యాపారాలకు లక్షలకొలది అర్థాలు ఆడుతారు కనుక యీ విషయంలో జాగ్రత్తగా ఆలోచించి తీర్పుచెప్పుటకై ఆ కేసు కేసు వాయిదావేసి కిల్లడిగి పోయారు.

కోర్టు హాలులోనుండి అంతా ఒక్కొక్కరే బయటకు వెళ్లిపోతున్నారు గోగన్న కూడా వెళ్లబోతున్నాడు గోగన్నను పిలిచి మేజిస్ట్రేట్ గారు లౌకికంగా మాటాడడం మొదలు పెట్టేరు. అంతే గోగన్న సంతోషానికి హద్దులు లేకుండా పోయింది. మేజిస్ట్రేట్ గారు తనతో కులాసాగా మాట్లాడుతారనిగాని, తన మంచిచెడ్డలు అడుగుతారనిగాని ఎన్నడూ వూహించలేదు అందుచేతనే మేజిస్ట్రేట్ గారు అడిగిన ప్రశ్నలకు విషయం తలకొంచుకొని జాగ్రత్తగా సమాధానం చెబుతున్నాడు. దూడను తీసుకెళ్ళిన దగ్గర నుండి అమ్మేవరకు చెప్పుకొస్తున్నాడు. ఇంతలో "గోగన్నా ఇంతమంచి గిత్తదూడను ఏమైయా పాయలకు ఇచ్చి నేరావేమిటి?" అని మేజిస్ట్రేటు గారు ప్రశ్నించగా వంచినతల ఎత్తి ఏమీ తెలుపకుండా, అసలు ఎవరితో మాట్లాడుతున్నాడో మరచిపోయి "ఏమైయా పాయిలు కన్నా ఎక్కువ ఇవ్వవన్నారండీ! కథవలు! అసలు ఎంతో కొంత రాకలేనని అమ్మివేశానండి" అన్నాడు. అంతే మేజిస్ట్రేట్ గారు ఆలోచన ప్రకారం అక్కడ పొంచియున్న పోలీసుల్ని పిలిచి గోగన్నను బంధించమని ఆజ్ఞాపించేరు గోగన్న ముఖం చిన్నబుచ్చుకొని, పోలీసుల వెనుకనే పోయాడు అంతా మేజిస్ట్రేటుగారి యుక్తికి మెచ్చుకొన్నారు

నక్క - ఒంటె

"ఏటికవల చెఱకుతోట
యేపుమీర పెరిగి వుంది
జంటగూడి వెడదామా
ఒంటె బావ అద్దరి"కని

నక్కయడుగ ఒంటె దాని
నెక్కించుక వీపుమీద
ఏరుదాటి ముదమున న
ద్దరిని జేర్చె, పిదప

చెఱకుతోటలోన దూరి
కరవుతీర రెండు కలిసి
చెఱకుగడల కొరికి కొరికి
చెఱకురసము పీల్చసాగె

కడుపునిండ రసముగ్రోలి
కావరమున గోమాయువు
కొంటెచేష్ట నొందు చేసి
ఒంటియ నేడ్పించ దలచె

తోట వెలికి వచ్చి నక్క
తోటచుట్టు తిరిగి దారువ
సాగె, సంత తోటకాపు
జంబుకమును గొట్టనచ్చె.

తోపునందు దూరి నక్క
దొరకకుండ పారిపోయె
తోటలోన గడలు కొరుకు
ఒంటె వాని కంటబడెను.

కాపువాడు కోపంబున
కర్రతోడ దాని బాధి
తోటనుండి తరిమివైవ
యేటిదెసకు పారెనొంటె.

పరచుచున్న లొట్టి వీపు
సరగున జంబుక మెక్కి
"అద్దరికి పద పద గావా"
అనుచు పల్కె నొంటెతోడ

ఏము దాటినపుడు లొట్టి
"ఏల కూసితీవు నీకు
పోగాలము యేతెంచెనె
పోకిరి నక్క"నుచు తిట్టె

"తిట్టవద్దు నన్ను మంచి
తిండి తిన్నపిదప నాకు
అరచుట అలవాటు బావ"
అనుచు నక్క బదులు పలికె

"అట్టులేని నాకుకూడ
అలవాటౌతున్నదయ్య
మంచి తిండి తిన్న పిదప
మజ్జనంబు చేయుటంచు"

లొట్టి పలికి వెంటనె నది
లోన మునిగి పొరలసాగె
జలములోన మునిగి నక్క
చావనుండె కొట్టుకొనుచు.

"ఒంటెబావ! బుద్ధివచ్చె
కొంటెపనులు చేయనింక
కావుమం"చు వేడ దాని
కట్టజేర్చె కరుణ లొట్టి.

— కె. నాగరాజు

గేయకథ:

'పరధ్యానం'

అనగనగా ఒక ఊరియందునను
రామారావను పేరుతోడనూ
బాలుం డొక్కడున్నాడూ
'రామం' అంటూ అందరాతనిని
సంబోధిస్తూ ఉంటారు
వేరంకాలం సెలవల కాతడు
మేనమామ ఊరెళ్ళాడు
అచ్చటనాతడు మామపిల్లలతో
ఆడుచు పాడుచు నున్నాడు
ఆలోచన లేచేస్తూ నాతడు
ఏ పనినైనా చేస్తాడు
అందుమూలమున చేసేవన్నీ
అనకతనక చేస్తుంటాడు
ఒకనాడక్కడ తోటివారితో
కలిసి భోజనం చేస్తున్నప్పుడు
'ఉక్కగనున్నది విసనకఱ్ఱయిటు
తెమ్మ'ని మామను అడిగాడు
మామ దానినందించాడు.
మద్దగ అన్నం తింటూ రామం
పిచ్చి పిచ్చి ఆలోచన చేస్తూ
'ఆహా! హాయిగానున్నదనఁటూ
తనకుగాక మరి మజ్జిగన్నముకు
విసనకర్రతో విరర మొపలిడెను.
పరధ్యానలో మునిగిన రామం
చేసే పనినీ చూసి అందరూ
ఎక పకమంటూ నవ్వారు
గేలిచేయ మొదలెట్టారు
కావున దేనిని చేసేటప్పుడు
దానినె ఆలోచించాలి
అలాకానిచో రామంలాగే
వ్వాల పాలౌతారండీ!
నిజమిది మదిలో నమ్మండీ!

'నగజేశ్వర్'

అనుకోవడమూ - - అవడమూ

(3 వ పేజీ తరువాయి)

పెట్టి అర్థోక్తిలోనే ఆగిపోయి దైన్యంగా చూసేడు ప్రకాశం అతగాడికి తెలుసును. అన్నయ్య బ్రహ్మచర్యం యీ నిర్గ్రహమూ అన్నీ తన గురించేనని. తన అన్నయ్య చాలా మంచివాడని మెత్తని మనస్సనీ అతడి పూర్తి విశ్వాసం.

"నువ్వు రెంతో మంచివాడివి అన్నయ్యా" — పట్టీకులను ఎలాగ ఎదుర్కొనవలెనో తెలిసి తమ్ముడు అన్నాడు. అతని కళ్లు నిర్మలంగా వున్నాయి.

"కమలని మరి విపోరా ప్రకాశం! ఎవరి కెవరో . ఏమవుతారో "

అది యిప్పుడు ఎక్కడో నలుగురి పిల్లలల్లి వివుంటుంది హాయిగా?"... అని వూరుకున్నాడు శంకర్రావు

ఆశ్చర్యపోయేడు ప్రకాశం "అదేమిటి? మాయయ్య యింత అన్యాయంగా చేస్తాడా?" అన్నాడు

అన్నయ్య హృదయంలో తుఫాను రేపినందుకు నొచ్చుకున్నాడు. ఏం చేయాలో అర్థం అవలేదు. అలాంటప్పుడు అతడు నిస్సహాయంగా, అన్న కళ్లల్లోకి చూస్తాడు.

"పడుకోక్కాకా ప్రకాశం!...రేపు చెబుతా!" శంకరం ప్రకాశరావుని పంపివేసి, అంత దైన్యంలోనూ ఒక్కొడినవ్వు నవ్వి అటు ఒత్తిగిల్లేడు.

ప్రకాశం ఉత్కంఠ చావాగా నిద్ర మీద మనసుపోక ప్రక్కమీద దొర్లసాగాడు

శంకరం కూడా నిద్రరాదని నిర్ధారణ చేసుకుని కమలురించి జ్ఞాపకం తెచ్చుకున్నాడు. లేచి లైటువేసి మేజా సొరుగులాగి అందులోంచి పర్సనల్ ఫయిలు తీసి ఒక కవరుతీసేడు ముత్యాల కోవాలంటి అక్షరాలు- "బావా! నన్ను క్షమించు! నువ్వు చాలా మంచివాడివి! . జేవుడిలాంటి నీ శుక్రూష నాకు, జీవితం కరతలామలకం జేసింది నిన్ను పూజించుకుంటాను! . ఆశీర్వదిస్తావు కదూ?" . చదువుకున్నాడు కమలం అని సంతకం పెట్టివుంది! అదే దొంతిలో మరో వుత్తరం మామయ్య ఏడుస్తూ రాసింది కమల రిజిస్టరు మాలేకీ.. పేరే మద్రాసు పోవడం ఉదంతం అవీ వున్నాయి అందులో! .

ఆడవాళ్ళని అర్థం చేసుకోడం చాలా కష్టమనిపించింది శంకర్రావుకు. "జేవుడు", - "మంచివాడు" అన్న రెండు పాత్రలు చాలా కష్టసాధ్యమయినవి ఈ పాత్రధారులకి అని "ఖయిదు శిక్ష"లు - తన గుండెల్లో తేనెసాలలు నింపి, వసంతాలు కాసి, గభిక్కున వెళ్ళిపోయింది కమలం!

లయిటు ఆర్పేసి.

శంకర్రావు తిరిగి వెళ్ళి పెల్లకిలాలా పడుక్కున్నాడు నిన్నటి నీలిరోకు సుందరి మోహం వెలిగించుకున్నాడు!

అందులో తన భవిష్యత్తు చదువుకుందామనుకున్నాడు!

ఈ అమ్మాయి కూడా కమలలాగ యింకొకరి సొత్తా అనుకున్నాడు భయపడ్డాడు అథవా ఆ పిల్ల తనదైతే అయినా "పిల్ల! పెళ్ళాడుతావా? అని ఎలా అడగాలో తెలియలేదు అతగాడికి ఆలోచనలతో వుక్కబోసింది! అయినా ఆలోచనలు ఆగలేదు!

తనలో విద్యార్థి నిద్రగ్రమించి నాలుగేళ్లు. ఇంతవరకూ గడచిన జీవితంలో మధుర మయినవి మహత్తర మయినవీ ఘట్టాలు కొల్లలుగానీ, ప్రణయ ఘట్టాలు మచ్చుకయినా లేవు!

యూనివర్సిటీ, క్లబ్బులూ, షికార్లూ, సినిమాలూ, ఎన్నో తిరగడం సంభవించింది!. ఎన్నిచోట్లా అతనిఅప్తులూ బంధువులూ. శిష్యులూ. యిత్యాదులు ఎందరో దొరికేరు గానీ. ప్రేమనిపి మాత్రం కారనిల్లలేదు! .

"మంచివాడ"వన్న తన కీర్తిప్రఖ్యాతులను కాపాడుకోడం, తమ్ముణ్ణీ, ఉద్యోగం చూసుకోడంలో అతడు ప్రేమ అన్నదాన్ని అంకురించనివ్వలేదు కూడా!. కమలని తను ప్రేమించేడో, కమల తన ప్రేమని ప్రేమించిందో అతగాడికి అంతుపట్టని విషయం! కానీ, నేడు ఆ కమల నిష్క్రమించింది!

శంకరం యిబాళే మధనపడుతున్నాడు. తన గుండెల్లో తలగుచ్చి బావురుమనేవా భేగానీ. తాను తన బుర్ర దూర్చి బాధలను వెలగ్రక్కుకుందామంటే ఎవరూలేరు .. ఒక్కతలగడ తప్ప!

కమలం "దేవత"వని తప్పించుకుంది! తమ్ముడు. - "జేవుడి"వంటాడు! స్నేహితులు "మంచి"వాడివంటారు! అతని వెలితిధర్తీ అవలేదు! .

అతగాడికి తన సంఘం జీవితాన్ని, ప్రణయ జీవితాన్ని సమన్వయించుకోడం తెలియలేదు వాటికికల అవినాభావ సంబంధం ఎరుగక, బాదరాయణ సంబంధం వెతుక్కుంటాడు.

శంకరం ప్రక్కమీద ప్రక్కకి తిరిగి "యింకా మనసులో 'పాలు' త్రాగిలాభం లేదు" అనుకున్నాడు తమ్ముడికి చెబుదామనుకున్నాడు ముఖ్యంగా సముద్రపొడ్డు పిల్లా తొలి రోజున కదిలిన ఆమె చిత్తరువూ అతన్ని తొందర పెట్టేయి! తాను త్వరగా పెళ్ళి జేసేసుకుని తమ్ముడ్ని ఓ యింటి వాణ్ణిచెయ్యాలి.. అనుకున్నాడు ఇంక అప్పుడు తన నుయిలా కుమిలిపోనక్కర లేదు.

ముక్కోణంగా వస్తున్న ఆలోచనల్ని తెంచేసి "అయ్యో పిరండాలో పైట్లాగ్వ నేలేదు'. ఇది సంసారుల యిల్లు కాబోతున్నది!" - అని లేచి వెళ్ళి లయిటు తీసేసి అక్కడే పడక్కుర్చీలో నిద్దరోయేడు శంకర్రావు.

తన గురించి ఏమీ జేసుకోలేక పోవడం మంచితనంకాబోలు. అందుకే శంకర్రావు మంచివాడయి వుంటాడు.

♦ ♦ ♦

రంగు తెరచాటునుంచి ఉదయ భానుడు కొరకొర చూస్తున్నాడు. ప్రకాశం కాఫీ చప్పరిస్తూ అన్నయ్య కేసి ఆశగా చూస్తున్నాడు

"ఒక అమ్మాయిని చూసేస్తా"— అన్నయ్య కొంటికనం దాచుకోలేక పోయేడు

కానీ, అంతలోనే అతడు సిగ్గుపడ పోయేడు, తనకీ తమ్ముడికీ మధ్యవున్న సోపానాలలో అంటిస్తూ చెంపేసి కట్టు ఫీలయ్యాడు. నిత్యమూ తన సంద్రపుటొడ్డున ఒక అందమయిన పిల్లని చూడగ్రేపు జేస్తున్నానని చెప్పడం రాదేమి అతనికి!

"ఎవరో చెప్పవూ? " అని ప్రాధేయపడుతున్న తమ్ముడికి "రేపు చెబుతారా!" అని మెట్లుదిగిపోయేడు ప్రకాశం పెంటబడ్డాడు. అతని భార్యకు వాత్సల్యం కట్టలుతెంచుకుంది. "అన్నయ్యా.. పెండ్లికొడుకాయెనే!" అంటూ చప్పట్లు చరుచుకున్నాడు

శంకర్రావు 'రేపు చెబుతాను' అని ఎలుకుకున్నాడో అతనికే తెలియింది కాదు కేటి మీది మాటపుడి సహజ మయినలక్ష అలాగ అగిపించివుంటుంది అనుకోవడమూ, అవకపోవడమూ రెండూ రేపు ఒకటవుతాయని నమ్మడమే జీవితం తెలిసినా తెలియకపోయినా మానవులందరికీ అది సామాన్య లక్షణం!

♦ ♦ ♦

సముద్రపు హోరు ఎక్కువగా వున్నది ఆకాశం మబ్బుగా బరువుగా వున్నది. వాతావరణం రానురాను నీరసించిపోయి వున్నది చల్లగాలి పాగిది కల్లని మేఘాలు వ్యూహం పన్నుకునే పదాతి దళాలకు మల్లే నిండి నిలబడుతున్నాయి కడియో అరకడియో ముసురు పడుతుందని అనిపిస్తున్నది సముద్ర పొడ్డు నిర్మానుష్యంగా వుంది!

శంకర్రావు ఏవరో ఈడ్చుకుని వచ్చినట్లు వస్త్రంలో యీ సురోమని వచ్చి యింటి గుమ్మంలో మూగింది! తనకేం పాసులేదని పడిపోస్తు అనుకున్నాడు శంకరం

"నీకెనూరీ జనూలేవు!"-విసుగ్గుంటూ బూట్లు విప్పుకుని, దబదబా మొట్టే వానలోకి చూస్తూ కొంచెంసేపు కూర్చున్నాడు.

"ప్రకాశం!"-అని కేకవేసి "అసలు యింట్లో లేడేమో! వానలో ఎలాగ వస్తాడు"-శంకరం లేచి ప్రకాశం గదికేసి వెళ్లేడు. మాతృవాత్సల్యం అతనిది. "అన్నయ్యా! నువ్వు మంచి వాడివి!" అనే తిమ్మడి మాటల్లో అతనికి అవృత సానలు వర్షిస్తాయి "ఏం మంచో? అమాంతం ఒక అమ్మాయినిఆరాధంచేస్తున్నాన!"-అని నవ్వుకున్నాడు గుమ్మంబాటుతూ!

"ఎక్కడికి వెళ్ళేదో చెప్పి నాగమ్మ!" అనుకుని కుర్చీలో కూలబడ్డాడు తప తప కిటికీ అద్దాల మీది వానకి సంబరపడుతూ

తిమ్మడిగది ఇమ్మనాగాలేదు. చిందర వందరగా వుంది మాగజీన్లు, హోవ్ లాక్ ఎల్లిసులూ పక్కమీద దొర్లుతున్నాయి. డ్రాయరు సగం తీసివుంది గడియారం తొమ్మిది గంటలు కొట్టింది. బయట వాన మొత్తుతున్నందున ఎక్కణ్ణించో గంటలు కొట్టినట్టుంది. శంకర్రావుకి విసుగు జనించింది

డ్రాయరు సాగుగు నిండా మూడ్డా మనుకొంటూ పూర్తిగా తెరిచేడు. టేబిల్ లాంప్ ఆన్ చేసేడు.

తుళ్ళిపడ్డాడు? కాళ్ల క్రింద తివాసీ కదిలినట్టయింది! తిమ్మి రెక్కలు! అతని పెదవుల ఒణికేయి!. . కుర్చీ చేతులు దగ్గరయి తన శరీరాన్ని నలిపినట్లయింది.

డ్రాయర్లో చక్కని ఫొటోగ్రాఫు అందులో అందమయిన సోగ కనులతో ఒక పిల్ల తనవేపు జూస్తున్నది! ఒందని ప్రేమతో 'ఉష' అని రాసివుంది

తమ్ముడ్ని పిలిచి నలిపేద్దామా! తను సముద్రంలో నడిచిపోదామా ఆ బాటలో నేలకేసి కొడదామనుకున్నాడు! కలువ కాడలా నాజుగ్గా ఒంగి . కెరటాల్లో ఆడుతుంటున్న తన అర్థాంగి సుందరి ఒద్దని ప్రార్థించినట్లయింది!

తను తెలిసిందాహృదయం అప్పగించుకుని, నెత్రిబాడిలా అయిపోయింది యీ ఉష కోసరమే!! ఇంతటి అకస్మాత్తు ఘటనకి అతడు సిద్ధంగా లేడు!

ఒణికిపోయే పెదవులతో, మరిగిపోయే గుండెల్లో నేలకేసి కొడదామనుకున్న "ఉష" బొమ్మని గుచ్చుకున్నాడు!.

కోపం దుఃఖం . . ఉడుకు మోత్తనం వీటికి కట్టుకోలేక అచేతనమై "ఉస్సుర"ని ఆ ఫోటోని క్రుళ్లించి జార్చి వేసేడు!

అతనిలోని అన్నయ్యతలెత్తి "నువ్వు దేవుడివని నమ్ముకున్న నీ తమ్ముడి ప్రాణాలు యివి!— సురచిపో! " అని ఊరడించేడు. తనలోని ప్రియుడు లేచి "ప్రేమకి త్యాగమా అర్థం?" అని వాపోయేడు.

జుట్టు పీక్కుని, కిర్లు ఎర్రగా వాచి వున్న శంకరం వానలోకి వెళిపోతూ వుండడం అప్పుడే మెట్లు ఎక్కుతూ వున్న ప్రకాశంచూసి "ఏమిటన్నయ్యా' ఏం జరిగింది?" అని గాభరాపడ్డాడు.

తెలివి తెచ్చుకుని శంకర్రావు తమ్ముడి పాయంతో తన గదిలోకి వెళిపోయేడు.

"సినిమాకి వెళ్ళకూడదనుకుంటూనే వెళ్ళేవన్నయ్యా! క్షమించు! " ప్రకాశం క్షమాపణ చెప్పుకుంటున్న వాడల్లా లేచి, డాక్టరుకి ఫోను చేస్తానన్నాడు అన్న వారించేడు.

శంకర్రావు కలవు పెట్టి ఒక నెల రోజులు స్వగ్రామం వెళతానన్నాడు.

ప్రకాశరావు ఒక్కడే కాదు .. అతని స్నేహ బృందం అంతా ఆశ్చర్యపడ్డారు

"అదేమిటన్నయ్యా' అనకోకుండా యీ ప్రయాణం ఎందుకూ? . ఇక్కడ నీ మనశ్శాంతికి ఎవరివల్ల లోపం జరిగిందీ? అని ప్రాధేయపూర్వకంగా అడిగేడు తమ్ముడు.

"అనుకోకుండా జరగడమూ .. అనుకున్నది అవకపోవడమూ యిదే కాబోలు తమ్ముడూ జీవితం! . " అన్నాడు అన్నయ్య.

రకరకాలుగా అనుకున్నారు కానీ అలగాడి యీకలతకి కారణం ఊహించడం కష్టం అయింది! .

స్వీకారం

మేకప్

రచన శ్రీకుమార్
వెల రు 1-25
ప్రతులకు విశాలాంధ్రప్రచురణాలయం
విజయవాడ-2.

*

మధురభారతి (గు 2-0-0)
మధుర సంక్రాంతి (గు 1-25)
రచయిత
శ్రీ వైతాళికుడు సుబ్బరాయశాస్త్రి
ప్రతులకు భారతీ నికేతన్,
మారుతీనగర్ — విజయవాడ-2

*

స్నేహితులు
రచయిత శ్రీ వి యస్. రమణ
వెల 62 న. పై.
ప్రతులకు
జయా పబ్లికేషన్స్, విజయవాడ-2

*

మాలలూ మనుష్యులే (నాటిక)
ఆత్మశక్తి (నాటిక)
వెల 50 న పై.
రచయిత శ్రీ ఇజన్నాథాచారి
ప్రతులకు ఇజన్నాథాచారి,
పి. ఎ. టు కలెక్టర్, అనంతపూర్
అని వ్రాయాలి.

*

నా జీవిత కథ నవ్యాంధ్రము
రచయిత
శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు
వెల రూ 7-50
ప్రమాణ
ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ-2

*

శివలీల (పద్యకథ)
రచన శ్రీ రోహిణి
వెల 0-25 న పై
ప్రతులకు వై సుబ్బారావు
1-8-327 చిక్కడపల్లి, హైద్రాబాద్

*

భ్రమరగీతాలు
రచయిత.
శ్రీ మైలవరపు సూర్యనారాయణమూర్తి
వెల రు. 1-00
ప్రతులకు శ్రీ గోదా గ్రంథమాల
శ్రీనివాసరాయణపురం, ఉల్లిపాలెం,
పోస్టు దివితాలూకా, కృష్ణాజిల్లా.



రచయిత: శ్రీ దారా అప్పయ్య
వెల 2రూ. న. పై
ప్రతులకు: రచయిత చేర
శ్రీ వీరాంజనేయులు,
పెద్దాపురం. అని వ్రాయాలి.



ఇటీవల బాపట్లలోని చెరుకూరులో జరిగిన సుబ్బయ్య ఉన్నత పాఠశాల సారస్వత సమాజ తృతీయ వార్షికోత్సవం జరిగింది. (ఎడమనుండి కుడికి) శ్రీ రాంగోపాల్ (భారతప్రభుత్వ శాస్త్రపరిశోధక, సాంస్కృతిక కళాకారులు), ప్రారంభోపన్యాసకులు "కరుణ శ్రీ", రీజనల్ డిప్యూటీ డైరక్టర్ శ్రీ మాధవరెడ్డి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీ పుట్టి బూరి రామకృష్ణగారు.

శ్రీ రామకృష్ణగారు చిన్నారిలోక సాహిత్యం వ్రాయడంలో సిద్ధహస్తులు వీరి ఆధ్వర్యాన ఈ సమ్మేళనాలలో "నిజాయితీ అంగడి" ఏర్పాటు చేశారు. అక్కడ ఆమ్మేవారుండరు కస్తుర్లు వైతరణంటాయి. విద్యార్థులు డబ్బు చెల్లించి వస్తువులు తీసుకుపోవాలి ఎవరూ లేకుండా అని వస్తువులు కొంగిలించకుండా నైతికస్థాయిని విద్యార్థులకు కలగచేయడం ఈ సమ్మేళనాల కృషి.